పత్రికాప్రకటన కాకినాడ, 27.12.2018

రానున్న 2019-20 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో వివిధ ప్రాధాన్యతా రంగాలకు 19,918 కోట్లు రుణాలు కల్పనకు వార్షిక ప్రణాళిక రూపొందించామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలియజేశారు.

గురువారం కలెక్టరేట్ కోర్టు హాలులో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో డిస్ట్రిక్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తొలుత నాబార్డు ద్వారా 2019-20 సంవత్సరానికి జిల్లాలో వివిధ ప్రాధాన్యతా రంగాల అభివృద్ధి సామార్థ్యాల కనుగుణంగా రూపొందించిన పొటెన్సియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పిఎల్‌పి) డాక్యుమెంట్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019-20 పిఎపిలో వ్యవసాయరంగానికి 13,238 కోట్లు, సూక్ష్మ, చిన్న, మద్యతరహా పరిశ్రమల రంగానికి 3,698 కోట్లు, ఎగుమతి రంగానికి 722 కోట్లు, విద్య రంగానికి 291 కోట్లు, గృహనిర్మాణ రంగానికి 1,50 కోట్లు, పునరుత్పాదక ఇందన రంగానికి 22 కోట్లు, సామాజిక మౌళిక వసతుల రంగానికి 191 కోట్లు రుణాలు బ్యాంకుల ద్వారా కల్పించేందుకు రుణ ప్రణాళిక సిద్దం చేసామన్నారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 9 శాతం వార్షిక వృద్ధితో మొత్తం 19,918 కోట్లు రుణాలను ప్రాధాన్యత రంగాలకు అందించాలని ప్రతిపాదించామని తెలియజేశారు.

అలాగే ప్రస్తుత 2018-19 రుణ ప్రణాళిక అమలు ప్రగతిని సమీక్షిస్తూ ఖరీఫ్ సీజనలో రైతులుకు 4230 కోట్లు పంటరుణాలు కల్పించడం ద్వారా 105 శాతం లక్ష్యాన్ని సాధించామని, రబీ సీజనుకు ఇప్పటి వరకూ 902 కోట్లు మేరకు రుణాలు అందించడం జరిగిందన్నారు. ఇందులో జాయింట్ లయబులిటీ, రైతు మిత్రా గ్రూపులు, రుణ అర్హత కార్డులు, సాగు ధృవపత్రాల ద్వారా 2,43,192 మంది కౌలు రైతులకు 836 కోట్లు రుణాలు అందించామన్నారు. అలాగే 1786 కోట్లు టర్మ్ లోన్లు, 1039 కోట్లు వ్యవసాయ అనుబంధ రంగ రుణాలు పంపిణీ చేశారని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మద్య తరహా పరిశ్రమలకు ఈ యేడు 2652 కోట్లు రుణాలు కల్పించే లక్ష్యాని గాను, ఇప్పటి వరకూ 1909 కోట్లు రుణాలు కల్పించి 72 శాతం లక్ష్యం పూర్తయిందన్నారు. ఇతర ప్రాధాన్యతా రంగాలకు 822 కోట్లు రుణాలు అందించడం జరగిందన్నారు.

స్వయం సహాయ బృందాల మహిళలకు డిఆర్‌డిఏ-వెలుగు ద్వారా ఈ సంవత్సరం ఇప్పటి వరకూ 47వేల సంఘాలకు 1435 కోట్లు, మెప్మా ద్వారా 10300 సంఘాలకు 198 కోట్లు రుణాలు అం దించడం జరిగిందన్నారు.

సంక్షేమ కార్పొరేషన్‌ల లబ్దిదారులకు 2016-17 సంవత్సరానికి 220 కోట్లు, 2017-18 సంవత్సరానికి 275 కోట్లు, 2018-19 సంవత్సరానికి 22 కోట్లు రుణాల పంపిణీ పూర్తయిందని, మూడవ విడత పేదరికం పై గెలువు కార్యక్రమాల ద్వారా లక్ష్యసాధనను మరింత పెంచాలని బ్యాంకర్లను కోరారు.

స్టాండ్ అప్ ఇండియా కార్యక్రమం ద్వారా జిల్లాలో 434 యూనిట్లకు 95.93 కోట్లు రుణాలు, ముద్రా యోజన ద్వారా లక్షా 87 వేల 600 మందికి 22 కోట్ల 98 లక్షలు రుణాలు అందించడం జరిగిందన్నారు.

జిల్లాలో ఈ సంవత్సరం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, కాపు తదితర వర్గాల ఆర్థిక అభ్యున్నతికి రుణాల కల్పనలో బ్యాంకులు చూపిన చొరవను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. మార్చి నాటికి అన్ని రంగాల్లో నిర్ధేశించుకున్న వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి చేసేందుకు బ్యాంకర్లు, జిల్లా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిసిసి కన్వీనర్, ఆంధ్రాబ్యాంకు డిజియం కెఎస్‌వి రామ్మోహన్, ఆర్‌బిఐ ఏజియం ఉషారాణి, నాబార్డు ఎజిఎం డా. కెవిఎస్ ప్రసాద్, ఎల్‌డిఎం బివి సుబ్రమణ్యం, ఎస్‌బిఐ ఆర్‌ఎం రాజా రామ్మోహనరావు, సంక్షేమ కార్పొరేషన్ల ఈడీలు, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)